నిరుద్యోగుల జీవితాలు ఆగం..

●కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్14, ప్రభాతవార్త: కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగుల జీవితాలు ఆగమైపోతున్నాయని కాంగ్రెస్ పార్టీ నేత మాజీ ఎమ్మెల్యే నిరుద్యోగుల జీవితాలు ఆగమైపోతున్నాయని కాంగ్రెస్ పార్టీ నేత మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మహబూబ్‌నగర్ పట్టణంలోని డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవితంలో ఎంతో భవిష్యత్తు ఉన్న ప్రవళిక మరణించడం బాధాకరమని ఇది ఆత్మహత్య కాదని ప్రభుత్వ హత్య అనే ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సాధిస్తే మన నియామకాలు మనమే చేసుకుందామని ఊహించామని తెలంగాణ తెలంగాణ రాష్ట్ర తెచ్చుకున్నది ఇందుకేనా అని ఆయన అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారుల పాడి మోసామని, నేడు రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఎంతో సంతోషంగా ఉన్నామనుకుంటే ఇప్పుడు కూడా పాడి మోయాల్సిన సమయం ఏర్పడిందని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో దుర్మార్గమైన ప్రభుత్వం అంతమవుతుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికార ఏర్పాటు తర్వాత గ్రూప్ లాంటి అన్ని రకాల పరీక్షలు నిర్వహించి నిరుద్యోగులకు బాసటగా నిలుస్తామని ఆయన తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వానికి నిరుద్యోగులు పడుతున్న బాధలు కనిపించడం లేదా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. యువత విద్యార్థుల జీవితాలను ముగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యువత విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని దుర్మార్గుని చేతుల్లో తెలంగాణ రాష్ట్రం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సిరాజ్ కాద్రి, మీడియా సెల్ జిల్లా ఇన్చార్జి సీజే బెనహర్ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయి బాబా, సుభాష్ కత్రే తదితరులు పాల్గొన్నారు.

గోవింద నామస్మరణతో మారుమోగిన ఆదిశీల క్షేత్రం

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 14 ప్రభాతవార్త: కలియుగ ప్రత్యక్ష దైవం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం అమావాస్య సందర్భంగా భక్తులు తండోపతండాలుగా వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు వేలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కలు సమర్పించుకున్నారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు ఈఓ సత్యచంద్రారెడ్డి పట్వారి అరవిందరావు దేవాలయ సిబ్బంది అందుబాటులో ఉండి సేవలందించారు. ఈ సందర్భంగా దేవాలయ ఆవరణలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్ర గురించి ప్రముఖ హరిక కథకుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో భక్తులకు వినిపించగా హార్మోనియం సుధాకర్ తబల బండలయ్య సహకారం అందించారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు గద్వాల కాకతీయ టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అలాగే రాత్రి భక్తులకు శివ శివాని టెక్నో స్కూల్ శాంతినగర్ అన్నదానం నిర్వహించారు.

నేటి నుంచి దేవీ దసరా శరన్నవరాత్రోత్సవాలు

-ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిడిదొడ్డి శ్యాంసుందర్

విద్యుద్దీపాలతో వాసవీమాత ఆలయం — ఉత్సవ కమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్14 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవీ శరన్నవరాత్రోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా ఏర్పాట్లను ప్రారంభించారు. నేటి నుంచి కొనసాగే 53వ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఉత్సవ కమిటీ అధ్యక్షులు మిడిదొడ్డి శ్యాంసుందర్ ఆధ్వర్యంలో శ్రీనివాస సిండికేట్ మరియు పలు ఆర్యవైశ్య సిండికెట్ల ఆధ్వర్యంలో ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ ఆదివారం ఉదయం 8.30 గంటల నుంచి జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో గల శివాలయం నుంచి అమ్మవారి ఉత్సవ విగ్రహ ఊరేగింపు కొనసాగుతోందని, వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు శోభయా మానంగా సాంస్కృతిక కార్యక్రమాలతో యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించిన అనంతరం యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. యాత్రకు అన్ని వర్గాల ప్రజలు హాజరు కావాలని కోరారు. ఆలయంలో 9 రోజుల పాటు పూజలు నిర్వహించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సందర్భంగా సాయంకాలం వేల పూజా కార్యక్రమాల అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రతి ఒక్కరు ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలన్నారు.

రాజనగరం ఆలయంలో ప్రత్యేక పూజలు

వనపర్తి క్రైం, అక్టోబర్14, ప్రభాతవార్త: జిల్లా కేంద్రం రాజనగంలోని రామ కృష్ణేశ్వర స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా రుద్రసహితచండి హెూమంలో మంత్రి నిరంజన్ దంపతులు పాల్గొన్నారు. ముందుగా శనీశ్వర స్వామికి వున్వులతో అభిషేకం, రాహువు, కేతువులకు గంగాభిక్షేమం, శివాలయంలో శివలింగంకు ప్రత్యేక అభిషేక పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రుద్ర సహిత చండి హెూమంలో మంత్రి దంపతులు పాల్గొని హెూమం చేశారు. మంత్రి వెంట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, పట్టణ ఇంచార్జి అరుణ్ ప్రకాష్, రాష్ట్ర మార్క్, ఫెడ్ డైరెక్టర్ విజయ్, గొర్రెల కాపరుల జిల్లా అధ్యక్షుడు కురుమూర్తి యాదవ్, కౌన్సిలర్లు నాగన్న యాదవ్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శిఆవుల రమేష్, నాయకులు తిరుమల్, గోపాల్, శ్రీనివాస్‌గౌడ్, కుమార్ పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

అభివృద్ధికి ఆకర్షితులయ్యే చేరికలు

● నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ● కాంగ్రెస్‌పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరిన పెద్దపల్లి గ్రామస్తులు

మర్రి సమక్షంలో పార్టీలో చేరుతున్న నాయకులు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్ 14 ప్రభాతవార్త: పార్టీలకతీతంగా నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని, ఎమ్మెల్యేతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీని వీడి పలువురు బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. తెల్కపల్లి మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సమక్షంలో శనివారంపార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకిఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు ఈశ్వర్, బాలరాజు, గువ్వలగణేష్, పి.ఉపేంద్ర, బాలకృష్ణ, విష్ణు, శంకర్, పరమేష్, మధు, పి.కృష్ణయ్య, స్వామి, రాములు, వెంకటయ్య, అలివేలు, ఆంజనేయులుతో పాటు మరికొందరు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూతెలంగాణ ప్రభ్వుత్వం, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి హయంలోనే మా గ్రామంతో పాటు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

ప్రచార సభను విజయవంతం చేద్దాం!

మాట్లాడుతున్న మోతిలాల్‌నాయక్

వెల్దండ, అక్టోబర్14 ప్రభాతవార్త: మండల పరిధిలోని భైరాపూర్ గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి నిర్వహిస్తున్న గడప గడపకు కాంగ్రెస్ 6 గ్యారెంటీల ప్రచార సభలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్ తెలిపారు. మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మోతిలాల్‌నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి సోనియాగాంధీరుణం తీర్చుకుందామన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌పార్టీ అరాచక, అవినీతి పాలన అంతమొందే దిశగా ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారన్నారు. సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్‌యాదవ్, కిసాన్‌సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, నాయకులు తక్కళ్లపల్లి శేఖర్, ఎర్రశ్రీను, శ్రీనివాస్‌యాదవ్, మధుసూదన్‌రెడ్డి, రాజశేఖర్, నారాయణ, చెర్క రాజశేఖర్, అరుణ్‌నాయ్, అంజయ్య ఉన్నారు.

దేవరకద్రలో పోలింగ్‌బూత్‌ను పరిశీలించిన కలెక్టర్

దేవరకద్ర, అక్టోబరు14 ప్రభాతవార్త: దేవరకద్రలో శనివారం పోలింగ్‌బూత్‌ను జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ బూత్‌గా ఏర్పాటు చేసిన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి నటరాజ్, యంపీడీఓ శ్రీనివాస్, డిటి శివరాజ్, ఆర్ఐ సురేశ్, ఈఓ సీత్యానాయక్ పాల్గొన్నారు.

పోలింగ్‌బూత్‌ను పరిశీలించిన అదనపు కలెక్టర్

నారాయణపేట ప్రతినిధి, అక్టోబర్14, ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఆయా శాఖల అధికారులు అందుబాటులో ఉండి పోలింగ్ బూతుల వద్ద అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. శనివారం కృష్ణ మండల కేంద్రం గూడబల్లూరు ముడుమాల్, హిందూపూర్, కుంసి, అల్లంపల్లి లోనే పోలింగ్ కేంద్రాలను పరిశీలించి మాట్లాడుతూ ఎలక్షన్ బుతులను గుర్తించి అవసరాలను ఏర్పాటు చేసే విధంగా వృద్దులు, వికలాంగులకు టెంట్లు, రాంపుల ఏర్పాటుచేసి వారు నిబంధనలు పాటించి రాజకీయాలకు తావు లేకుండా సంబంధిత అధికారులు అందుబాటులో ఉండి ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ

తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

బతుకమ్మలతో తరలివస్తున్న మహిళలు

వెల్దండ, అక్టోబర్ 14 ప్రభాతవార్త: తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి మహిళలు ఆటపాటలతో సంబురంగా చేసుకునే పండుగ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ పండుగను నిర్వహించుకున్నారు. మహిళలలు బతుకమ్మ ఆడి స్థానిక చెరువులో వదిలారు. 9 రోజుల పాటు బతుకమ్మ పండుగ కన్నుల పండువగా నిర్వహించనున్నారు.

ఆగిఉన్న లారీని డీసీఎం ఢీకొని డ్రైవర్ మృతి

వెల్దండ, అక్టోబర్ 14 ప్రభాతవార్త: ఆగి ఉన్న లారీని వెనుక నుంచి డీసీఎం ఢీకొని డీసీఎం డ్రైవర్ మృతి చెందిన సంఘటన వెల్దండ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... కల్వకుర్తి రోడ్డులో వెళ్లే హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలో భద్రాద్రి జిల్లా కర్కగూడెం మండలం పోలకమ్మతోగు గ్రామానికి చెందిన ఎదుల నాగపతి రావు (25) కల్వకుర్తికి చెందిన డీసీఎం వాహనంపై డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 13న మెదక్ జిల్లా బోరంపేట గ్రామంలో తన డీసీఎం వాహనంలో కోడి పిల్లలను తీసుకొని తెల్కపల్లి గ్రామానికి వెళ్తుండగా శనివారం తెల్లవారు జామున 4 గంటల సమయంలో వెల్దండ గ్రామ సమీపంలో ఆగి ఉన్న లారీని ఢీకొని డీసీఎం డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందడంతో పాటు క్లీనర్ జానుప్‌సింగ్‌కు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి ఏదుల రాఘవులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మత్స్య రంగంలో ఉజ్వల భవిష్యత్

- ఉత్తీర్ణులకు మెండుగా ఉద్యోగ అవకాశాలు
- నాలుగేండ్ల వ్యవధితో ఆక్వాకోర్సు
- ఎంసెట్ మెరిట్ ఆధారంగానే సీట్ల కేటాయింపు
- ఆసక్తి చూపుతున్న యువత
- అధునాతన సౌకర్యాలతో తెలంగాణలో ఏకైక మత్స్య కళాశాల ఏర్పాటు

మత్స్యకళాశాలలోని ల్యాబ్ ను పరిశీలిస్తున్న డాక్టర్ రవీందర్‌రెడ్డి

వనపర్తి క్రైం, అక్టోబర్ 14, ప్రభాతవార్త: చేపల పెంపకంపై పరిశోధనలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్రంలో తొలిసారి వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలో మత్స్యకళాశాలను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందులో డిగ్రీ చదివి పీజీ, పీహెచ్‌డీ చేసే అవకాశం ఉంది. 65.20 ఎకరాల్లో కళాశాల నిర్మాణం. పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్యశాలకు అననుబంధంగా పెబ్బేరులో 2017 లో కళాశాల ఏర్పాటు చేశారు. 65.20 ఎకరాల్లో శాశ్వత కళాశాల భవనం, విద్యార్థులకు అధునాతన సౌకర్యాలతో హాస్టల్ వసతి, క్యాంటీన్ ఏర్పాటు చేశారు. అన్ని అంగులతో కూడిన కళాశాల భవన నిర్మాణం కొనసాగుతుంది. ఈ కళాశాలలో విద్యార్థులకు మత్స్యశాస్త్ర భోదన, మత్స్యశాస్త్ర పరిశోదన, మత్స్యకార్యకలాపాలపై పరిశోధనలు, మత్స్యకారులకు ప్రత్యేక శిక్షణ, పురోగతిపై విస్తరణ వంటివి భోదన చేస్తున్నారు. ఎంసెట్ ద్వారా విద్యార్థుల ఎంపిక. ఎంసెట్‌లో మెరిట్ ఆధారంగా విద్యార్థులను ఇక్కడి కోర్సులకు ఎంపిక చేస్తున్నారు. నాటుగేండ్ల ఈ కోర్సు కోసం ప్రతి ఏటా 25 మంది విద్యార్థులకు అవకాశం ఉంటుంది. మొదటి మూడేండ్లు మత్స్యరంగ కోర్సుల పై బోధిస్తారు. నాలుగో ఏడాది పాలేరులోని మత్స్య పరిశోధన కేంద్రానికి పంపించి శిక్షణ ఇస్తారు. అనంతరం డూయింగ్ అండ్ ఎర్నింగ్ విధానంలో పనిచేస్తూ పారిశ్రామిక అభివృద్ధి లో విద్యార్థులు పాలుపంచుకుంటారు.

వివిధ అంశాలపై బోధన: ఆక్వాకల్చర్, అక్వెటిక్ యానిమల్ హెల్త్ మేనేజ్ మెంట్, ఆక్వాటిక్ ఎన్విరాన్ మెంట్ మేనేజ్‌మెంట్, ఫిషరీస్ రిసోర్స్ మేనేజ్, షిప్‌ప్రాసెసింగ్ టెక్నాటజీ, ఫిషరీస్ ఇంజినీరింగ్, ఫిషరీస్ ఎక్స్‌టెన్షన్, ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ వంటి అంశాల పై బోధిస్తున్నారు.

మెండుగా ఉపాధి అవకాశాలు..

మత్స్యశాఖ అభివృద్ధి అధికారులుగా, ఫిషరీస్ ఇన్‌స్పెక్టర్లుగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందోచ్చు, బ్యాంకింగ్ రంగంలో టెక్నికల్ ఫీల్డ్ ఆఫీసర్లుగా ఉద్యోగాలు లభిస్తాయి. స్వయం ఉపాధితో పాటు ప్రైవేటురంగంలో అపార అవకాశాలు ఉన్నాయి. తెలంగాణకే తలమానికంగా పెబ్బేరు మత్స్యకళాశాల. తెలంగాణకే తలమానికంగా పెబ్బేరు మత్స్య కళాశాల నిలిచింది. మత్స్యశాఖ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాము. ప్రత్యేక విజన తో ఇది భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతున్నాము. మత్స్యశాఖ విద్యను అభ్య సించే విద్యార్థుల కోసం అన్ని సౌకర్యాలతో కూడిన మత్స్య కళాశాల భవన నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే వసతి గృహాల నిర్మాణాలు పూర్తిగా చేపట్టాం. కళాశాల నిర్మాణం వేగవంగంగా కొనసాగుతుంది. మరింత హంగులతో నిర్మాణాలు చేపట్టేం దుకు వేగవంతంగా చర్యలు చేపడుతున్నాము.

- డాక్టర్ వంగూరు రవీందర్ రెడ్డి, పీ.వీ నరసింహరావు తెలంగాణ పశువైద్యవిశ్వ విద్యాలయం ఉపకులపతి, హైదరాబాద్

విద్యార్థులకు మంచి భవిష్యత్

మత్స్యరంగం దినదినాభివృద్ధి చెందుతున్నది. జనాభా పెరుగుతున్న కొద్ది చేప మాంసం వినియోగం పెరుగుతుంది. దీంతో మత్స్యసంపత క్రమేపి పెంచుకోవాల్సి చదివిని వారికి మంచి భవిష్యత్తు ఉంటుంది.

- డాక్టర్ నాగలక్ష్మి, అసోసియేట్ డీన్, మత్స్య కళాశాల, పెబ్బేరు.

రాజకీయాల్లో మహిళల పాత్ర పెరగాలి

●భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సృజన

సమావేశంలో మాట్లాడుతున్న సృజన

వనపర్తి క్రైం, అక్టోబర్14, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో 70 ఎమ్మెల్యే సీట్లలో అత్యధికంగా మహిళలు ఉన్నారని, దేశంలోనూ ఇదే పరిస్థితి ఉందని భారత జాతీయ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సృజన పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని లిటిల్ బర్డ్స్ పాఠశాల ఆవరణంలో సమాఖ్య జిల్లా రెండవ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళ రిజర్వేషన్లు 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. రాజకీయాల్లో మహిళల పాత్ర పెరగాలని, చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలు కల్లబొల్లి కబుర్లతో మన ఓట్ల కోసం వస్తారని ఇప్పుడు ఆమోదమైన 33 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేయాలని తెలిపారు. ఆడపిల్ల ఇంట్లో నుంచి వెళ్లి ఇంటికి తిరిగి వచ్చేవరకు కుటుంబ సభ్యులు భయం భయంగా బతకాల్సిన పరిస్థితి ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణలో విఫలమయ్యాయని విమర్శించారు. ఆడపిల్ల మగ పిల్లవాడు ఎవరైనా సమానమేనన్నారు. ఆడపిల్లలే వృద్ధాప్యంలో తల్లిదండ్రులను చక్కగా చూసుకుంటున్నారని, వారిని చక్కగా చదివించి ప్రయోజకులను చేయాలని కోరారు. దేశాల మధ్య యుద్ధాలు ఎంతో ప్రమాదకరమన్నారు. ఇజ్రాయిల్, పాలస్థినా మధ్య యుద్ధాంలో ప్రాణ నష్టం జరుగుతోందని శాంది కోసం మహిళలు గొంతు ఎత్తాలన్నారు. కెసిఆర్ బతుకమ్మ చీరలు ఇస్తున్నారని, అంత తక్కువ స్థాయిలో మహిళలను అంచనా వేయడం సరికాదన్నారు. ఎన్నికల ముందు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఉదయం టిఫిన్ పథకం తెచ్చారని తొమ్మిదేళ్లల్లో రాష్ట్ర ప్రభుత్వానికి గర్తుకు రాలేదాని ప్రశ్నించారు. అమలు చేయలేని ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టి ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకోవటమే బీఆర్ఎస్ ఉద్దేశమన్నారు. దేశంలో బిజెపి మనుధర్మ శాస్త్రం అమలు చేసి మహిళల పురోగతిని అడ్డుకునే కుట్ర చేస్తోందని ఆరోపించారు. సంపన్న వర్గాల కోసం మోడీ పని చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లా అధ్యక్షురాలు పి కళావతమ్మ సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయరాములు మాట్లాడుతూ మహిళభ్యున్నతి కోసం పాలకులు పనిచేయటం లేదన్నారు. మహిళలపై అఘాయిత్యాలకు తగిన శిక్షలు పడటం లేదని పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి గీత కృష్ణ వేణి, శివ లీల, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐఎస్ఎఫ్, డివిజన్ కార్యదర్శి వంశీ, జిల్లా ప్రజానాట్య మండలి అధ్యక్షుడు గోపాల్, సిపిఐ నాయకులు బాలస్వామి, కుర్మయ్య పెంటయ్య, చల్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

-ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

పార్టీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

కల్వకుర్తి, అక్టోబర్ 14 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి అధికారంలోకి రావడం ఖాయమని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి మండలం రఘుపతిపేట గ్రామానికి చెందిన ఇతర పార్టీల నాయకులు జెడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిల సమక్షంలో హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ నివాసంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కల్వకుర్తి నియోజకవర్గంలో అధికార పార్టీ పెత్తనానికి చరమగీతం పాడి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పర్చుకునేందుకుప్రతి కార్యకర్త, ప్రతి పౌరుడు ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు. పార్టీలో చేరిన వారు వెంకట్‌రెడ్డి, గడ్డం మహేష్, శేషగిరి, బాబు, బంగారయ్య, మహమూద్, చెన్ను, సోనుతో పాటు పలువురు ఉన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలాస్వామి, యువ నాయకులు హరీశ్వర్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, ప్రభాకర్, శేషగిరి, శంకర్, శివ, నాగరాజు, గణేష్, చంద్రశేఖర్, తేజ, రాకేష్ తదితరులు ఉన్నారు.

తెలంగాణ సాంస్కృతికి ప్రతిరూపం బతుకమ్మ పండుగ వేడుకలు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబర్14 ప్రభాతవార్త: ఆడబిడ్డలకు అత్యంత ఇష్టమైన పండుగ బతుకమ్మ పండుగ. బతుకమ్మ పండుగ వస్తుందంటే 9 రోజుల పాటు గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంటుంది. సాంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా మొదటి రోజు పెత్తరామవాస్య రోజును పురస్కరించుకొని ఆడపడుచులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఆట పాటలతో గౌరమ్మను గంగమ్మ ఒడికి చేర్చారు. ఆదివారం నవరాత్రి ఉత్సవాల్లో దుర్గమాత ప్రతిష్టలు సోమవారం ప్రతిష్టించి ఘనంగా పూజలు నిర్వహించనున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద నిర్వహించిన ఎంగిలిపూల బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ సంబురాల్లో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి జమున దంపతులు హాజరై పాల్గొన్నారు. పెద్ద మొత్తంలో మహిళలు పాల్గొని వేడుకలను వైభవోపేతంగా నిర్వహించారు.

అలంపూర్‌లో కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలువాలి

-బీచుపల్లి ఆలయం వద్ద 101 టెంకాలతో పూజలు

టెంకాయలు కొట్టి పూజలు నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఇటిక్యాల, అక్టోబర్ 14 ప్రభాతవార్త: వచ్చే నెల నవంబర్ 30న నిర్వహించే సార్వత్రిక ఎన్నికల్లో అలంపూర్ నియోజ కవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ భారీ మెజార్టీతో గెలుపొందాలని అకాంక్షిస్తూ శనివారం మండల పరిధిలోని బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయం ముఖ ద్వారం వద్ద మండల కాంగ్రెస్ నాయకులు 101 టెంకాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా త్వరలో నిర్వహించే ఎన్నికల్లో అలంపూర్ నియోజకవర్గం నుంచి ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంప త్‌కుమార్ కాంగ్రెస్ పార్టీ నుంచి భారీ మెజార్టీతో గెలుపొందాలని స్వామి వారిని మొక్కుకున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మెడికల్ మద్దిలేటి వెంకటేష్‌యాదవ్, రాజకుమార్, మండలసీనియర్

మన్యంకొండలో నేటి నుండి నవరాత్రి వేడుకలు

మన్యంకొండ దేవస్థానం

దేవరకద్ర,అక్టోబరు14 ప్రభాతవార్త: జిల్లాలో పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం నుండి దేవినవరాత్రి వేడుకలు ప్రారంభం కానున్నాయి.ప్రతి ఏడాది దేవస్థానంలో నవరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ వేడుకలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.వేడుకల మొదటి రోజు స్వామి వారికి పంచామృతాభిషేకం పూజా కార్యక్రమంతో నవరాత్రి వేడుకలకు శ్రీకారం చుడుతారు.అలాగే స్వామివారికి నూతన వస్త్రాలు,స్వర్ణాలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.అలాగే నెల 21న స్వామి వారి శేషవాహన సేవ,23న సాయంత్రం స్వామివారి సుదర్శన పెరుమాళ్ళతో పల్లకి సేవ నిర్వహిస్తారు.అలాగే మన్యంకొండ దిగువకొండ వద్దనున్న శ్రీఅలివేలు మంగతా యారు,శ్రీలక్ష్మీనరసింహ్మస్వామి దేవాలయాలతోకూడ నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తారు.కావున భక్తులు ఈ వేడుకలలో అధికసంఖ్యలో పాల్గొని దేవతామూర్తు కృపకు పాత్రులు కావాలని దేవస్థానం చైర్మెన్‌అళహరిమధుసూధన్‌కుమార్, ఈఓ శ్రీనివాసరాజులు కోరారు.

చిత్తనూరు ఇథనాలు కంపెనీ రద్దు చేయాలని గ్రామసభలు తీర్మానం చేయండి

నారాయణపేట ప్రతినిధి,అక్టోబర్14,ప్రభాతవార్త: చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని ఈ రోజు నిరవధిక రిలే ధర్నాలు 106వ రోజు ధర్నాలను కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు మహదేవ్ ప్రారంభించారు.అన్ని గ్రామసభలలో చిత్తనూరు ఇథనాల్ కంపెనీకి రద్దు చేయాలని తీర్మానాలు చేయాలని తెలిపారు.కంపెనీ నుండి వెలువడిన దుర్వాసన ధర్నాలో కూర్చున్న వారికి సోకడంతో ముక్కుకు గుడ్డలు ధరించి కూర్చోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిఎఫ్‌టియు రాష్ట్ర కార్యదర్శి ఖలీల్,పాలమూరు అధ్యయన వేదిన కన్వీనర్ వెంకట్రాములు,కుల అసమానతల నిర్మూలన పోరాట సమితిఆల్ ఇండియా కన్వీనర్ బండారు లక్ష్మయ్య,రాంపూర్ గ్రామ ఉపసర్పంచ్ బి నాగరాజు,జే చక్రవర్తి,యాదగిరి,రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

19 ఏళ్ల పాలనపై చర్చకు సిద్ధమా?

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాషరావు

కొల్లాపూర్, అక్టోబర్ 14 ప్రభాతవార్త: కొల్లాపూర్ నియోజకవర్గంలో 19 ఏళ్లు పాలించి మంత్రిగా ఉన్నప్పుడు గత ప్రభుత్వంలో ప్రగతి భవనం నుంచి ఎన్ని డబ్బులు నియోజకవర్గానికి తెచ్చావో ప్రజలకు తెలియజేయాలని 19 ఏండ్లు అధికారంలో ఉన్నప్పుడు పోలీస్ వ్యవస్థను ఎట్లా వినియోగించారో ప్రజలకు తెలుసునంటూ మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాషరావు మండిపడ్డారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లో ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి ఇంటి వద్ద బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాషరావు, బీఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేసే ముందు జూపల్లి కృష్ణారావు తాను ఏమిటో చూసుకోవాలని, నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు. గత 19 ఏండ్లు అధికారంలో ఉన్నప్పుడు పోలీస్ వ్యవస్థ కనబడలేదా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిపివేయాలని జిల్లా అధికారులకు చెప్పి దళితులకు దళితబంధు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని, 19 ఏండ్ల నీ పాలనలో ఎంత మంది అమాయకుల పైన రౌడీషీటర్ల, కేసులు పెట్టించింది గుర్తుకు రాలేదా?, డబ్బుతో రాజకీయం చేస్తుంది మీరు కాదా అని ప్రశ్నించారు. డిసెంబర్ 3న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ హాట్రిక్ సాధిస్తారని, అదే విధంగా కొల్లాపూర్ నియోజకవర్గంలో మాజీ మంత్రి జూపల్లి ఇంటికి పోవడం ఖాయమని ఆయన అన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

వనపర్తి క్రైం,అక్టోబర్ 14,ప్రభాతవార్త: పెబ్బేరు పురపాలక కేంద్రంలోని చెలిమిల్లలో శ్రీశ్రీ శివాంజనేయ వేణుగోపాల స్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా శనివారం నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల సమన్వయకర్త ప్రమోద్‌రెడ్డి ప్రత్యేక పూజాకార్యక్రమంలో పాల్గొన్ని పూజలు చేశారు అనంతరం ఆలయంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో పెబ్బేరు మండల బీఆర్ఎస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

నందిన్నే పోలీస్ చెక్ పోస్టును పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ

కేటిదొడ్డి, అక్టోబర్ 14 ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. మండల పరిధిలోని తెలంగాణ కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన నందిన్నే చెక్‌పోస్టు దగ్గర ఏర్పాటు చేసిన పోలీస్ తనిఖీ కేంద్రాన్ని శనివారం జోగులంబ గద్వాల జిల్లా ఎస్పీ రితిరాజ్ సందర్శించి వాహనాల తనిఖీని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా డీఎస్పీ పి.వెంకటేశ్వర్లు, సీఐ సి.శ్రీనివాసులులతో కలిసి జిల్లా ఎస్పీ రితిరాజ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఎవరైన ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. జిల్లాలోని నందిన్నే గ్రామం తెలంగాణ కర్ణాటక సరిహద్దు వద్ద పోలీస్ చెక్ పోస్టు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిరంతరం నిఘాలో తనిఖీలు ముమ్మరం చేపడుతామని, ఎన్నికల నియమవళి అమలులో ఉన్నందున సరైన ఆధారాలు లేకుండా రూ.50వేల నగదును తరలిస్తే స్వాధీనం చేసుకొని సీజ్ చేస్తామన్నారు. వాహనదారులు అన్ని రకాల ధృవీకరణ పత్రాలను వెంట ఉంచుకోవాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో కెటిదొడ్డి మండల ఎస్ఐ వి.వెంకటేష్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

కరుణించమ్మా..కనకదుర్గామ్మా..!

-నేటి నుండి జిల్లాలో దేవిశరన్నవరాత్రి వేడుకలు ప్రారంభం -ముస్తాబైన మండపాలు



కౌకుంట్లలో దుర్గామాతను ప్రతిష్ఠించడానికి మండపాన్ని సిద్ధం చేస్తున్న భక్తులు

దేవరకద్ర,అక్టోబరు 14 ప్రభాతవార్త: అమ్మలగన్నయమ్మ..ముగురమ్మల మూలపుటమ్మ..అన్న కవివాక్కుకు నిక్కమైన నిదర్శనంగా భాసిల్లుతున్న కనకదుర్గ అమ్మవారి దేవిశరన్నవరాత్రి పర్వదిన వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఆదివారం అంగరంగ వైభవంగా ప్రారంభ కానున్నాయి. దీనికి గాను జిల్లాలోని ఆయా మండలాల్లో నిర్వహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. చల్లని చూపులతో..చిరుమందహాసంతో కనిపిస్తూ..ప్రేమ,కురుణ, వాత్సల్యం కురిపిస్తూ..ఆయా గ్రామాలలోని మండపాలలో కొలువుదీరే దురాదేవిని శరణుకోరితే శుభాలు కలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అందుకే ముక్కోటి దేవతలు సైతం అమ్మ కరుణ కటాక్షాలు తమ పైన ఉండాలని దేవిని పూజిస్తారు.జగాన్ని పాలించే జగజ్జనని శరన్నవరాత్రి సంప్రదాయం పుట్టుకల వెనుక కొన్ని కథలు ప్రాచుర్యంలో ఉన్నాయి. అలాంటి విశిష్టత గల దుర్గామాత వారిని ప్రతిష్ఠించి పూజించడానికి జిల్లాలోని ఆయా గ్రామాలలో అన్ని ఏర్పాట్లు చేశారు. దీనికి గాను మండపాలను సిద్ధంచేశారు.దాదాపు 9రోజులపాటు అమ్మవారిని సాంప్రదాయ రీతిలో పూజలు చేయడానికి జిల్లా వ్యాప్తంగా అన్ని ఏర్పాట్లు చేశారు.కనకదుర్గ అమ్మవారి దేవిశరన్నవరాత్రి పర్వదిన వేడుకలు మన సంస్కృతికి అద్దంపట్టే వేడుకలు.సాంప్రదాయానికి ఈవేడుక ప్రతీక.ఇంతటి విషిష్టత గల వేడుకలలో అందరూ పాల్గొని అమ్మవారి ఆశిస్సులు పొందడానికి ప్రయత్నిస్తారు. దీనిని అందరూ ఒఅదృష్టంగా భావిస్తారు. దేవిశరన్నవరాత్రి పర్వదిన వేడుకలు ఎంతో పవిత్రమైనవి. ప్రతిరోజు అమ్మవారిని కొలిచి పాప విముక్తిపొందాలని భక్తులు ప్రయత్నిస్తారు.

దేవరకద్రలో ప్రతి రోజు వివిధ రకాలలలో అమ్మవారి అలంకరణ..

దేవినవరాత్రి పర్వదిన వేడుకల సందర్భంగా దేవరకద్రలో ప్రతిరోజు దుర్గామాత అమ్మవారు వివిధ అలంకరణలో దర్శనమివ్వనున్నారు. దీనికి గాను స్థానిక పోచమ్మగుడి వద్ద మండపాన్ని ఏర్పాటు చేసి అన్ని ఏర్పాట్లు చేశారు.దేవరకద్రలో దేవిశరన్నవరాత్రి పర్వదిన వేడుకలకు అన్ని ఏర్పాటు చేయడం జరిగింది. స్థానిక పోచమ్మగుడి వద్ద దీనికి గాను అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ వేడుకలలో పట్టణ ప్రజలు అధికసంఖ్యలో పాల్గొంటారు. ప్రతి రోజు ఆధ్మాత్మిక కార్యక్రమాలను నిర్వహించడానికి ప్రణాళిక సిద్ధం చేశారు.వేడుకల మొదటి రోజు అమ్మవారు స్వర్ణకవచాలకృత అలంకరణలో అమ్మవారు దర్శనమివ్వనున్నారు. అలాగో రెండవ రోజు బాల త్రిపురసుందరి,మూడవరోజు గాయత్రిదేవి,నాల్గవరోజు అన్నపూర్ణదేవి,ఐయిదవరోజు లలితత్రిపుర సుందరి, ఆరవరోజు మహాలక్ష్మీదేవి,ఏడోరోజు సరస్వతీదేవి,ఎనిమిదవరోజు దర్గామాత,తొమ్మిదవ రోజు మహిశాసురమర్దని,పదోరోజు రాజరాజేశ్వరిదేవి అలంకరణలో దుర్గామాత అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నట్లు నిర్వహకులు తెలిపారు.

వాసవిమాత అలయంలో: దేవరకద్రలోని శ్రీ వాసవిమాత ఆలయంలో దేవిశరన్నవరాత్రి వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇక్కడ కూడ ప్రతి రోజు అమ్మవారు వివిద అలంకరణలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ప్రతి ఏడాది ఈ వేడుకలను దేవస్థానంలో అత్యంత ఘనంగా నిర్వహించడం అయవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ వేడుకలను అన్ని ఏర్నాట్లు చేసినట్లు దేవస్థానం చైర్మెన్ కల్వకన్న య్యశెట్టి,గుద్దేటి మంజుల రాణి తెలిపారు.

లక్ష్మీపల్లిలో: దేవరకద్ర మండలం లక్ష్మీపల్లిలోని శ్రీకనదుర్గాదేవి ఆలయంలో దేవిశరన్నవరాత్రి వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేశారు. ప్రతి ఏడాది లక్ష్మీపల్లిలో ఈ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం అయవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడ అన్ని ఏర్నాట్లు చేసినట్లు నిర్వహకులు మొసలి ప్రతాప్‌రెడ్డి,పుష్పలత దంపతులు తెలిపారు. ప్రతిరోజు పలు ఆధ్మాత్మిక కార్యక్రమాలను దేవస్థానంలో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది.

గడప గడపకు కాంగ్రెస్ డిక్లరేషన్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, అక్టోబర్ 14 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ యువత, ప్రజల అభివృద్ధి కోసం వరంగల్, హైదరాబాద్, చేవేళ్ల డిక్లరేషన్లను కాంగ్రెస్ పార్టీ నాయకులను గడప గడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీతోనే సుస్థిరమైన పాలన కొనసాగుతోందని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం కడ్తాల్ మండలం గానుగుమర్ల తాండ, కానుగుబావితాండ, పోచమ్మగడ్డ తండాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేపట్టి గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో గ్రామాలు సస్యశ్యామలంగా, ప్రశాంత వాతావరణం నెలకొందని,బీఆర్ఎస్ పాలనలో ప్రజలు అశాంతితో మెలుగుతున్నారని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్‌పార్టీకి పట్టం కట్టడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్,యాటనర్సింహ్మతోపాటు కాంగ్రెస్‌నాయకులు తదితరులు ఉన్నారు.

క్రీడలు ఆరోగ్యానికి ఎంతో మేలు : ఎంపీపీ కమలేశ్వరావు

కొర్లకుంటలో క్రికెట్ క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీపీ కమలేశ్వరావు

వీపనగండ్ల,అక్టోబర్14,ప్రభాతవార్త : వీపనగండ్ల మండల కేంద్రంలోని కొర్లకుంట గ్రామంలో దసరా పండుగ సందర్భంగా పానుగంటి వారి ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా క్రికెట్ టోర్నమెంట్ ను ఎంపీపీ కమలేశ్వరరావు,వీపనగండ్ల మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు ఆరోగ్యంగా ఉండాలి అంటే క్రీడలు ఆడాలని,శారీరక శ్రమ ఉండాలని,ప్రతి రోజు ఉదయం వ్యాయామం,యోగా చెయ్యాలని అప్పుడే అందరు ఆరోగ్యంగా ఉంటామని,క్రీడలు స్నేహపూర్వకమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని యాజమాన్యానికి క్రీడాకారులకు సలహాలు చెప్పడం జరిగింది.క్రీడలు నిర్వహించే యాజమాన్యం మాట్లాడుతూ దసరా పండుగ సందర్భంగా క్రికెట్ నిర్వహిస్తున్నామని.ఈ క్రీడలో గెలుపొందిన జట్టుకు ప్రథమ బహుమతిగా 30,000/ ద్వితీయ బహుమతిగా 20,000/ మూడవ బహుమతిగా 10,000/ అందజేస్తామని అన్నారు.ఇప్పటివరకు 40 క్రికెట్ టీంలు రిజిస్ట్రేషన్ చేయించుకున్నాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్తీక రావు,మధు, తిరుపతి,పానుగంటి యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

టాస్ వేసి క్రికెట్ క్రీడలను ప్రారంభిస్తున్న ఎంపీపీ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు

ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన వ్యక్తిపై కేసు నమోదు

వెల్లడించిన జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

వనపర్తి క్రైం,అక్టోబర్ 14,ప్రభాతవార్త: వనపర్తి జిల్లా పెబ్బేరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాములు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడంతో కేసు నమోదు చేసినట్లు శనివారం జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తి తెలిపారు.ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం పెబ్బేరు మండలంలోని పాతపల్లి గ్రామంలో ఈ నెల 10న పెబ్బేరు మండలంలోని పాతపల్లి గ్రామంలో చింతల హనుమాన్ దేవాలయం దగ్గర దాదాపు 2000 మందితో పండగ నిర్వహించి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి నిరంజన్ రెడ్డి హాజరై చివరి పది నిమిషాలు ప్రసంగించారని పేర్కొన్నారు.ఈసమావేశానికి పాతపల్లి,నాగసాన్నల్లి,ఇతర గ్రామాలకు చెందిన సుమారు 2,000 మంది హాజరయ్యారన్నారు.ఎన్నికల నియమావళి అతిక్రమించి మీటింగ్ ఏర్పాటు చేసినందుకు పెబ్బేర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాములపై కేసు నమోదు చేయాలని రిటర్నింగ్ అధికారి ఆదేశాల మేరకు 13న ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్1 ఇంచార్జ్ శ్రీ బి.పి.ప్రసాద్ ఫిర్యాదు మేరకు పెబ్బేరు పోలీస్ లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రజాప్రాతి నిధ్యం వహిస్తు,ఓటర్లను ప్రభావితం చేసే విధంగా వ్యవహరించినందుకు మండల బారసా అధ్యక్షుడు రాములు పై 171 బీ,ఆర్/డబ్ల్యూ/ 171 ఈ ఐపీపీ,సెక్షన్ 26ఆఫ్ తెలంగాణడిస్టిక్ పోలీస్ యాక్ట్,సెక్షన్3 ఆర్/డబ్ల్యూ 7ఆఫ్ రిలీజియస్ ఇన్స్టిట్యూషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ మిస్ యూస్ యాక్ట్) 1988 సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

కొల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అవకాశం ఇవ్వండి

ధూధాం కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎల్లినేని సుధాకర్ రావు

వీపనగండ్ల,అక్టోబర్ 14,ప్రభాతవార్త: వీపనగండ్ల మండల కేంద్రంలోని గోవర్ధనగిరి గ్రామంలో శనివారం బిజెపి ఆధ్వర్యంలో ధూంధాం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం బిజెపి జిల్లా కార్యదర్శి రామన్‌గౌడ్, వీపనగండ్ల మండల బిజెపి కార్యదర్శి రాకేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన బిజెపి కొల్లాపూర్ ఇంచార్జ్ ఎలినేని సుధాకర్‌రావు మాట్లాడుతూ గత పాలకులు కొల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా తమ స్వలాభాల కోసమే రాజకీయ అధికాన్ని వాడుకున్నారని.కొల్లాపూర్‌నియోజకవర్గ ప్రజల,యువతి, యువకులు, విద్యార్థుల సమస్వలను పట్టించుకోకుంగా గాలికి వది లేసారని అన్నారు. అందుకే వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో నాకు ఒక అవకాశం ఇస్తే కొల్లాపూర్ నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలోని ఆదర్శ నియోజకవర్గంగా అభివృద్ధి చేసి చూపిస్తానని ఈ సందర్భంగా అన్నారు.అధికారం లేకపోయినా కేవైఫ్ ట్రస్ట్ ద్వారా నిరుద్యోగులకు వివిధ రంగాలలో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చా మని,కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి సోమ శిల సిద్దేశ్వర బ్రిడ్జిని సాధించుకున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నారాయణ,రాకేష్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడు వడ్ల శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకుంటాం!

కొయిలకొండ, అక్టోబర్ 14 ప్రభాతవార్త: కోయిలకొండ మండలం పారుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వడ్ల శ్రీనివాస్ అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. మరణ వార్త విన్న నారాయణపేట, ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి, పారుపల్లి గ్రామానికి విచ్చేసి మృతుడి కుటుంబానికి ధైర్యం చెప్పి కుటుంబ సభ్యులు ఓదార్చి అన్ని వేళలా మీ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. అనంతరం మృతుడి పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో నారాయణపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమన్వయ కర్త, ఎమ్మెల్యే సోదరుడు ఎస్.రవీందర్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, కోయిలకొండ గ్రామ సర్పంచ్ బి.కృష్ణ, జిల్లా రైతు కమిటీ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బి.కృష్ణ తదితరులు ఉన్నారు.

విదేశీబైక్ రైడర్లను ఆకట్టుకున్న మహబూబ్‌నగర్

-విదేశీ మహిళా బైక్ రైడర్లతో కలిసి బైక్ రైడింగ్ చేసిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 14 ప్రభాతవార్త: ఒకప్పుడు తాగునీటికి అవస్థలు పడిన మహబూబ్‌నగర్...నేడు విదేశీ పర్యాటకులను సైతం విశేషంగా ఆకర్షిస్తున్నదని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సహకారంతో మహబూబ్‌నగర్‌ను అద్భుతంగా తీర్చిదిద్దడం వల్లే ఇది సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. సమానత్వానికి సాక్షిగా ఫ్రెంచ్ మోటార్ సైక్లిస్ట్ అలిసన్ గ్రూన్ ఆధ్వర్యంలో ఫ్రీ డబ్ల్యూ అనే వేధిక ద్వారా తెలంగాణలో ఫ్రాన్స్,అమెరికా, యూరోప్, ఆస్ట్రేలియా, సింగపూర్ మరియు థాయిలాండ్‌కు చెందిన 8 మంది విదేశీ బైక్ రైడర్ల యాత్రను మంత్రి మహబూబ్‌నగర్‌లోని తమ క్యాంప్ కార్యాలయం నుంచి ప్రారంభించారు. అనంతరం వారితో పాటు కొద్దిసేపు బైక్ రైడింగ్ చేశారు. బైపాస్ రోడ్డు హ్యాండ్ ఫౌంటెన్ కూడలి వద్ద విదేశీ బైక్ రైడర్‌లతో కలిసి ఫోటోలు దిగారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మహిళలకు ఆర్థిక అవకాశాలను అందిస్తూ అసాధారణమైన మోటార్ సైక్లింగ్ అనుభవాలను కల్పించేందుకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకునేందుకు ఫ్రీ డబ్ల్యూ చేస్తున్న ప్రయత్నం చాలా గొప్పదని ఈసందర్భంగా ఆయన తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళలు, పురుషులు అనే వివక్ష లేని సమాజం రావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుతం తెలంగాణ, మహబూబ్‌నగర్ విదేశీయులకు స్వర్గధామంగా మారిందన్నారు. మహబూబ్‌నగర్‌లో జంగిల్ సఫారి, కేసీఆర్ అర్బన్ ఎకోపార్క్, మన్యంకొండ, శిల్పారామం, నెక్లెస్ రోడ్డు, ట్యాంక్ బండ్, సస్పెన్షన్ బ్రిడ్జి సహా అనేక పర్యాటక ప్రాంతాలు తమను ఎంతగానో ఆకర్షిస్తున్నాయని, విదేశీ మహిళా బైక్ రైడర్లు పేర్కొంటున్నారని మంత్రి తెలిపారు. ఈ ప్రాంతాన్ని సందర్శించేందుకు విమానాశయం నుంచి నేరుగా మహబూబ్‌నగర్‌కు వచ్చారని తెలిపారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు తప్పనిసరి

-జడ్చర్లలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ జి.రవినాయక్

జడ్చర్ల పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబర్ 14 ప్రభాతవార్త: అన్ని పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి.రవినాయక్ అన్నారు. శనివారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, టాయిలెట్ ర్యాంపు ఇతర సౌకర్యాలను పరిశీలించారు. అంతేకాక బీఎల్ఓలతో సంబంధిత పోలింగ్ కేంద్రం పరిధిలోని ఓటర్ శుద్ధికరణ జాబితాలను పరిశీలించారు. ముఖ్యంగా చనిపోయిన వారి పేర్లు, ఒక ప్రాంతం నుంచి ఇంకో ప్రాంతానికి శాశ్వతంగా వలస వెళ్లిన వారి పేర్లు, డబుల్ ఓటర్ల పేర్లను తొలగించింది లేనిది పరిశీలించారు. ఒకే ఇంట్లో ఉండే ఓటర్లందరు ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలోకి వచ్చారా, లేదా? అన్న విషయాన్ని నిర్ధారణ చేసుకున్నారు. ఈ సందర్భంగా ఒక ఇంట్లో నివసిస్తున్న కుటుంబ సభ్యులు ఒకే లొకేషన్ పోలింగ్ కేంద్రాల్లో ఉండగా ఒకరిద్దరు పక్క లొకేషన్ కేంద్రాల్లో ఉండడాన్ని గమనించిన కలెక్టర్ అలాంటివన్ని ఒకే దగ్గరికి తీసుకొచ్చేందుకు ఇంకా అవకాశం ఉన్నందున అలాంటి వారిని గుర్తించి ఫారం-8 ద్వారా ఒకే పోలింగ్ కేంద్రంలోకి తీసుకొని రావాలన్నారు. ముందుగా జడ్చర్ల కావేరమ్మపేట ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ జడ్చర్ల తహసిల్దార్ కార్యాలయంలో చనిపోయిన, డబుల్ ఓటర్లు ఒక ప్రాంతం నుంచి మరొ ప్రాంతానికి శాశ్వతంగా వలస వెళ్లిపోయిన ఓటర్ల పేర్లను తొలగింపులను జాబితా ఆధారంగా బీఎల్ఓలు పరిశీలిస్తుండగా అక్కడికి వెళ్లి వారు చేస్తున్న ప్రక్రియను తనిఖీ చేశారు. అంతే కాక ఆన్‌లైన్ ద్వారా కంప్యూటర్‌లో వెరిఎకేషన్ చేస్తే ఇంకా త్వరగా పని పూర్తవుతుందని జడ్చర్ల తహసీల్దార్ ఏఈఆర్ఓ శ్రీనివాస్‌కు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట జడ్చర్ల రిటర్నింగ్ అధికారి రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, ఎంఈఓ మంజుల, జడ్చర్ల తహసీల్దార్ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ రాజీవ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరికలు

వనపర్తి క్రైం,అక్టోబర్ 14,ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కేంద్రంలోని మంత్రి నివాసంలో శనివారం వనపర్తి పురపాలకలోని వివిధ వార్డులకు చెందిన 30 మంది యువకులు తోట మహేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ లో చేరారు.పార్టీల

ప్రజ్ఞాపూర్‌లో అన్నదానం చేస్తున్న దృశ్యం

ప్రజ్ఞాపూర్‌లో మహాలయ అమావాస్య అన్నదానం

గజ్వేల్ టౌన్, అక్టోబర్ 14 (ప్రభాతవార్త): గజ్వేల్ మున్సిపల్ పరిధి ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారిపై శనివారం మహాలయ అమావాస్య సందర్భంగా గంగిశెట్టి వెంకటేష్ తన సోదరులతో కలిసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కొండపోచమ్మ దేవాలయ డైరెక్టర్ ఎన్‌సి.సంతోష్ మాట్లాడుతూ అన్నదానం మహా దానం అని, గంగిశెట్టి వెంకటేష్ సోదరులు వారి తండ్రి గంగిశెట్టి రాజేశం జ్ఞాపకార్థం అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షుడు నేతి శ్రీనివాస్, సూర ఆంజనేయులు, చందా నాగభూషణం, తోట బిక్షపతి, శివకుమార్, దోమకొండ సతీష్, గంగిశెట్టి వెంకటేష్, బాలయ్య, ఆంజనేయులు, భాస్కర్, ఉమేష్, సంతోష్, వినయ్, సాయిరాం, కొమురవెళ్ళి ప్రవీణ్, శేఖర్, నరేష్, కైలాస ప్రశాంత్, కుమార్, గంగిశెట్టి పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

మర్కుక్, అక్టోబర్ 14 (ప్రభాతవార్త):

మండలకేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన గౌరోల్ల రాజవ్వ అనారోగ్యంతో బాధపడుతూ మరణించింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి రూ.5వేల ఆర్థిక సహాయం పంపించగా శనివారం మృతురాలి కుటుంబానికి సర్పంచ్ భాస్కర్ అందజేశారు. ఆయనతో పాటు ఆత్మ కమిటీ డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మొర్సు శ్రీనివాస్‌రెడ్డిలు ఉన్నారు.

నేడు మండల పద్మశాలి సంఘం సమావేశం

మర్కుక్, అక్టోబర్ 14 (ప్రభాతవార్త): మర్కుక్ మండల పద్మశాలి సంఘం సమావేశాన్ని ఆదివారం మర్కుక్ రంగనాయకస్వామి దేవాలయ ఆవరణలో నిర్వహించడం జరుగుతుందని పద్మశాలి సంఘం నాయకుడు, ఎంపిటిసి నరేందర్ తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పద్మశాలి సంఘం మండల సమావేశానికి మండలంలోని ప్రతి గ్రామం నుండి పద్మశాలిలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. భవిష్యత్తులో సంఘం అభివృద్ధి కోసం ఎలాంటి కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్ళాలి అన్న విషయాలపై చర్చించడం జరుగుతుందన్నారు. అలాగే పద్మశాలి సంఘం మండల నూతన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పద్మశాలిలు రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని, ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు వెళ్ళాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. రాజకీయ పార్టీలు పద్మశాలిలను గుర్తించేవిధంగా తమ సత్తా చాటుదామని పేర్కొన్నారు.

ప్రతాప్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత

ప్రతాప్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

వర్గల్, అక్టోబర్ 14 (ప్రభాతవార్త): వర్గల్ మండలకేంద్రంలోని శ్రీ విద్యాసరస్వతీ ఆలయంలో జరుగనున్న శరన్నవరాత్రి మహోత్సవాలకు హాజరుకావాలని రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ సభ్యులు శనివారం అందజేశారు. అలాగే గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌కు సైతం ఆహ్వాన పత్రిక అందజేసినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

దుర్గామాత ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు

కొర్విపల్లిలో నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన దుర్గామాత అమ్మవారి దేవాలయం

చిన్నశంకరంపేట,అక్టోబర్ 14,ప్రభాతవార్త: నేటి నుండి ప్రారంభమయ్యే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు మండల పరిధి కొర్విపల్లిలోని దుర్గామాత అమ్మవారి ఆలయం ముస్తాబైంది. ఉత్సవాలను నేటి నుండి 24వ తేది వరకు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ తెలిపింది.కాగా ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. బాల త్రిపుర సుందరి దేవి, గాయత్రీ దేవి, అన్నపూర్ణదేవి,మహాలక్ష్మీ, మహాగౌరి,సరస్వతి దేవి, లలితా త్రిపురా సుందరీ దేవి, మహిషాసుర మర్ధిని, దుర్గాదేవి, రాజరాజేశ్వరి దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నట్లు వారు తెలిపారు. ఈ ఆలయాన్ని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నిర్మించారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

చిన్నశంకరంపేట,అక్టోబర్ 14,ప్రభాతవార్త: బిజెపి మాజీ మండలాధ్యక్షుడు మంగళి యాదగిరి భార్య మరణించగా వారి కుటుంబాన్ని శనివారం బిజెపి జిల్లా నాయకుడు,నిజాంపేట జడ్పిటీసీ పంజా విజయ్ కుమార్ పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. అలాగే మండల పరిధి మల్లుపల్లికి చెందిన లక్ష్మీ, రుద్రారంకు చెందిన రాములు, చందంపేటకు చెందిన కిష్టయ్యలు ఇటీవల అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మృతి చెందారు. చిన్నశంకరంపేట పట్టణానికి చెందిన శంకర్ ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయం తెలుసుకున్న జడ్పిటీసీ పంజా విజయ్ బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. మండలాధ్యక్షుడు పోగుల రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి దశరథ్,పట్టణ అధ్యక్షుడు ఆకుల రాజు, శక్తి కేంద్ర ఇంచార్జి శ్రీనివాస్,యువమోర్చా నాయకుడు మధు,సీనియర్ నాయకులు వెంకన్న, నారాయణ, నరేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న దృశ్యం

పట్టణాలకు దీటుగా పల్లెలను మార్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే

బెజ్జంకి, అక్టోబర్ 14, ప్రభాతవార్త: పట్టణాలకు ధీటుగా అన్ని రకాల సదుపాయాలతో పల్లెలను మార్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. శనివారం మండల పరిధిలోని గాగిళ్లాపూర్ గ్రామంలో సర్పంచ్ అన్నాడీ సత్యనారాయణరెడ్డి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభ కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. గత పాలకుల హయాంలో ఎండిన చెరవులు, పాడుపడ్డ ఇండ్లు, బీడు భూములతో తెలంగాణ కనిపించేదన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత సిఎం కెసిఆర్ ఆలోచనలతో ప్రవేశపెట్టిన ఎన్నో అద్భుతమైన పథకాలతో తెలంగాణ రూపు రేఖలు మారి దేశానికే ఆదర్శంగా నిలిస్తుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు రైతు బంధు, రైతు బీమా, వృద్ధులకు పెన్షన్లు అందించడం జరుగుతుందన్నారు. కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్, గృహాలక్ష్మీ లాంటి పథకాలను అమలు చేసి పేదలను ఆదుకోవడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ సిఎం కెసిఆర్ నాయకత్వంలో ముచ్చటగా మూడో సారి అధికారంలోకి వచ్చి తీరుతుందన్నారు. పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న బిఆర్ఎస్ సర్కారుకు ప్రజలు అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు లింగాల నిర్మల, కనగండ్ల కవిత, కచ్చు చంద్రకళ,హనుమండ్ల లక్ష్మారెడ్డి, కొమిరె మల్లేశంగౌడ్, పాకాల మహిపాల్‌రెడ్డి,లక్ష్మణ్, తిరుపతి, శ్రీనివాస్‌గుప్తా, శ్రీనివాస్‌రావు తదితరులు ఉన్నారు.

నేటి నుంచి శ్రీ శర్నవరాత్రి దుర్గాదేవి మహోత్సవాలు

ఝరాసంగం, అక్టోబరు 14, ప్రభాతవార్త: దసరా పర్వదినాలను పురస్కరించుకుని ఈ నెల 15వ తారీఖు నుంచి మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తగు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటి అధ్యక్షులు నీల వెంకటేశం, ఆలయ ఇఓ యు శశిధర్‌లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 15వ తేదీ నుంచి దసరా పర్వదినం వరకు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు.

అమ్మవారికి నిత్యాలంకారణ వివరాలు

ఈ నెల 15న పాడ్యమి పర్వదినాన అమ్మవారికి శ్రీ మంగళగౌరి దేవిగా (పసుపు రంగు వస్త్రము, చీర), 16న విదియను పురస్కరించుకుని శ్రీ గాయత్రి దేవిగా (నీల వర్ణం), 17న తదియను పురస్కరించుకుని శ్రీ అన్నపూర్ణాదేవిగా (క్రీం (గంధం)), 18న చవితిని పురస్కరించుకుని శ్రీ బాలత్రిపుర సుందరీ దేవిగా (ఆకుపచ్చ), 19న పంచ మిని పురస్కరించుకుని శ్రీ మహాలక్ష్మి దేవిగా (గులాబి), 20న షష్టి సందర్భంగా శ్రీ చాముండేశ్వరి దేవిగా (వైలెట్), 21న సప్తమి మూల నక్షత్రం పర్వదినాన శ్రీ మహా సర్వస్వతిదేవిగా (తెలుపు), 22న అష్టమిని పురస్కరించుకుని శ్రీ దుర్గాదేవిగా (ఎరుపు), 23న నవమిని పురస్కరించుకుని శ్రీ మమిషాసుర మర్ధిని దేవిగా (మెరూన్), 23 దశమిని పురస్కరించుకుని శ్రీ రాజరాజేశ్వరి దేవిగా (పీతవర్ణం (బంగారు వర్ణం) పట్టు వస్త్రాలో అమ్మవారిని అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. అమ్మవారికి నిత్యాలంకారణను పట్టు చీరలు (సిల్కు)తో మాత్రమే అమ్మవారికి అలంకరించడం జరుగుతుందన్నారు.

నిత్య పూజలు

దసరా నవరాత్రులను పురస్కరించుకుని ఆలయంలో నిత్యం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చైర్మన్ నీల వెంకటేశం, ఇఓ యు శశిధర్‌లు పేర్కొన్నారు. 15న ఉదయం 9.30 గంటల భక్తులచే విఘ్నేశ్వరపూజ, చతుష్టి సహిత అవరణార్చనలు, లలిత హోమం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. ఒక్క రోజు శ్రీ చక్ర సవరణ పూర్వక అభిషేక సహిత అలంకారణాది అర్చన పూజలకు భక్తులు 516 రూపాయలు, మూడు రోజులకు 1516 రూపాయలు, పాడ్యమి నుంచి దశమి వరకు 5016 రూపాయలను, ప్రతి రోజు లలిత సహస్రనామ పారాయణము (నవరాత్రులు) 5016 రూపాయల రుసుములు చెల్లించి పూజా కార్యక్రమాలు జరుపుకునేందుకు భక్తులకు అవకాశం కల్పించినట్లు వివరించారు. చతుష్షష్టి సహిత సవర్ణ పూర్వక అభిషేక అలంకార అర్చన సహిత లలిత హోమములను గానుటికుట్లు తీసుకున్న భక్తుల పేరున పూజా కార్యక్రమాలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట్ల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.

కాంగ్రెతోనే అభివృద్ధి సాధ్యం

చిన్నశంకరంపేట,అక్టోబర్ 14,ప్రభాతవార్త: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం అని ఆ పార్టీ జిల్లా నాయకుడు ఆవుల గోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం నాడు చిన్నశంకరంపేట పట్టణంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామిలను నేరవేర్చకుండా మోసగించిదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు జరుగుతుంది. ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆయన కోరారు.

జల హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం

నర్సాపూర్, అక్టోబర్ 14.ప్రభాతవార్త: నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలో మహాలయ అమవాస్య శనివారంపుర స్కరించుకొని శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు భక్తులు భక్తి శ్రద్ధలతో నియమ నిష్ఠలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను భక్తులు చేత ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ, రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలాబిషేకం, పంచామృతాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం అన్నదాతలు భక్తుల అధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమం లోఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళు,ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

భవాని మాతకు పూజలు చేసిన రాధామల్లేష్‌గౌడ్

ఎర్రకుంట తండాల్లో భవాని మాత దీక్షలు తీసుకున్న స్వాములతో వాల్దాస్ రాధామల్లేస్‌గౌడ్ తదితరులు

నర్సాపూర్, అక్టోబర్ 14.ప్రభాతవార్త: నర్సాపూర్ మండల పరిధిలోని ఎర్రకుంటతండాలోని శ్రీ భవాని మాతకు శనివారం బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ తండాకు చెందిన బిజెపి పార్టీ భూత్ అధ్యక్షులు రామచందర్ అధ్వర్యంలో ఈ తండావాసులు భవాని మాతా అమ్మవారి దీక్షలు తీసుకోవడం జరిగింది. ఈభవాని మాత అమ్మవారి దీక్షలు తీసుకున్న స్వాముల భవాని మాత ఉత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. ఈ మేరకు బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ భవాని మాతా అమ్మవారి ఉత్సవాల్లో పాల్గొని భవాని మాత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్, బిజిఎపి భూత్ అధనఓఉలు రామచందర్ లతో పాటు భవాని మాత దీక్షా స్వాములు తదితర భక్తులు పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో ఘనంగా మహాలయ అమావాస్య పండగ

నర్సాపూర్, అక్టోబర్ 14.ప్రభాతవార్త: నర్సాపూర్ పట్టణంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో శనివారం మహాలయ అమవాస్య(పెద్దల అమవాస్య) పండగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.ఈ పెద్దల అమవాస్య పండగ రోజున పితృదేవతలకు నైవేధ్యాలు పెట్టడం, కొందరు పితృదేవతల పేరున బ్రాహ్మణులకు బియ్యం ఇవ్వడం అనవాయితీ అయితే మరి కొందరు ఇండ్లల్లోనే పితృదేవతలకు ఇష్టమైన ఆహార పదార్థాలను వండి నైవేధ్యంగా పెడతారు. కొందరు పెద్దల పేరున దానాలు చేయడం జరిగుతుంది. ఈ మేరకు ఈ మహాలయ అమవాస్య పండగ సందర్భంగా పితృదేవతలకు పూజలు చేసి ఆరాదించడం జరిగింది.ఈ మేరకు నర్సాపూర్ పట్టణంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో పెద్దల అమవాస్య పండగను ఘనంగా జరుపుకున్నారు.

బస్టాండ్ హనుమాన్ ఆలయంలో మహాలయ అమావాస్య అన్నదానం

నర్సాపూర్, అక్టోబర్ 14.ప్రభాతవార్త: నర్సాపూర్ పట్టణంలోని బస్టాండ్ హనుమాన్ ఆలయంలో మహాలయఅమవాస్య శనివారం పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ ప్రసన్నాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు. అమవాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈఅన్నదాన కార్యక్రమం అన్నదాతలు నర్సాపూర్ పట్టణానికి చెందిన మాచర్ల రాజేశ్వరి శ్రీనివాస్ అధ్వర్యంలో ఈ అమవాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఈ ఆలయంలో ఆలయ పూజారి. వేద పండితులు గౌడిచర్ల హరిప్రసాద్‌శర్మ వేద మంత్రోచ్చరణల మధ్యన నవ గ్రహ పూజ,వినాయక పూజ,శ్రీ ప్రసన్నాంజనేయస్వామికి పంచామృతాబిషేకం, సిందూర లేపనం, శివపూజ, భజన వంటికార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో, నియమ నిష్టలతో నిర్వహించడం జరిగింది.అనంతరం అన్నదాతలు మాచర్ల రాజేశ్వరి శ్రీనివాస్‌ల అధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు ప్రజలు అధిక సంఖ్యలోపాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈకార్యక్రమంలో ఆలయ పూజారి హరిప్రసాద్‌శర్మ, అన్నదాతలు మాచర్ల రాజేశ్వరి శ్రీనివాస్, మాచర్ల భూమేశ్, ఆలయ కమిటీ సభ్యులు కమ్మరి సంజీవ్, కుమ్మరి జ్ఞానేశ్వర్, సదానంద్,గొల్లసత్తయ్యయాదవ్,రేగన్‌నాయుడు, నర్సింలు,శేషుగౌడ్, నవీన్‌గుప్త, మణికంఠ వెంకటేశంగుప్త, భక్తులు పాల్గొన్నారు.

ప్రగతి ఫలాలు కెసిఆర్ పుణ్యమే

-రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

-నందిగామలో సిసి రోడ్లు వేగవంతం

నందిగామ అక్టోబర్14,ప్రభాతవార్త :

ఎన్నికల నోటిఫికేషన్‌కు నెల రోజుల ముందే అభ్యర్థులను ప్రకటించిన అధికార బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలోనూ అదేజోరు కొనసాగిస్తున్నారు.నందిగామ మండల కేంద్రంలో పూజ్య బాపూజీ మహాత్మగాంధీ విగ్రహం నుండి బైపాస్ జాతీయ రహదారి వరకు నిర్మిస్తున్న డ్రైనేజ్‌పై రోడ్డును సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి యుద్ధ ప్రాదిపదికన రహదారిని నిర్మించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎల్లవేళ్లలా అభివృద్ధిని కాంక్షించే ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అభివృద్ధి పనులపై రాజీలేని పోరాటం చేయటం గర్వించదగినదన్నారు.నందిగామ మండల కేంద్రం లో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్ల విషయమై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నా రు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కృష్ణ,ఈశ్వర్ యాదవ్,ఎర్రగారి రమేష్, బీఆర్ఎస్ నాయకులు తుప్పుడు కిష్టయ్య,విద్యాకమిటీ చైర్మన్ జాంగారి రాములు, ఎర్రగారి కృష్ణ,బీస జంగయ్య,బీస నర్సింగ్ రావు,బీస శ్రీనుతో పాటు కాంట్రాక్టర్ భిక్షపతి,సీనియర్ నేత సి.కృష్ణ గౌడ్, ఉమ్మెంతాల స్వామి,పబ్బతి కరుణాకర్, చెన్నగళ్ల అశోక్,తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్ బరిలో వైఎస్ఆర్‌టిపి పోటీ ఖాయం

కొడంగల్,అక్టోబర్ 14ప్రభాతవార్త

కొడంగల్ అసెంబ్లీ స్థానానికి వైఎస్ఆర్ తెలంగాణా పార్టీ పోటీ చేయడం ఖాయ మని ఆ పార్టీ నాయకులు తమ్మళి బాల్‌రాజ్ తెలిపారు.శనివారం ఆయన విలేకరు లతో మాట్లాడుతు వైఎస్ఆర్ తెలంగాణా పార్టీ ఎన్నికల ప్రచార రథాలు సిద్ధమై నట్లు తెలిపారు.వైఎస్ఆర్ తెలంగాణా పార్టీ తరపున తాను కొడంగల్‌లో పోటీ చేయ నున్న ట్లు చెప్పారు.పార్టీ అధిష్టానం నుంచితనకు ఆదేశాలు రావడం జరిగిం దన్నారు. ఇందు కుగాను నియోజకవర్గంలోఐదు ప్రచార రథాలను తయారు చేయిం చినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో పర్యటించి పార్టీని బలోపే తం చేసినట్లు పేర్కొన్నారు. దివంగత సీఎం వైఎస్ఆర్ అభిమానులు అధిక సంఖ్యలో ఉన్నారని, భవిష్యత్తులో తెలంగాణ రాజకీయాల్లో ఉహించని మార్పు వస్తుందన్నారు.

అనుమతులు లేని మద్యం విక్రయిస్తే కేసులు నమోదు చేస్తాం

పెద్దేముల్, అక్టోబరు 14, ప్రభాతవార్త:

అనుమతులు లేని మద్యం విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని పెద్దేముల్ ఎస్ఐ కాశీనాథ్ హెచ్చరించారు.శనివారం పెద్దేముల్ మండలం అడ్కిచెర్లలో మ్యా తరి జైరాజ్ అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్న సమాచారం తెలుసు కున్న పోలీసులు దాడి చేసి అతడి వద్ద నుంచి కేఎప్ బీర్లు 15, రాయల్‌స్టాగ్ 180 ఎంఎల్ 5, ఓసి 180 ఎంఎల్ 30, సన్ హర్స్ 180 ఎంఎల్ 15, ఇంపిరియల్ బ్లూ 180 ఎంఎల్ 15 సీసాలను స్వాధీనం చేసుకొని కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కల్వకుర్తిలో గులాబి జెండా ఎగరవేద్దాం

-మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

తలకొండపల్లి అక్టోబర్14,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల పరిధిలోని వెంటాపూర్ తండా,పెద్దూరు తండా,వెంకటాపూర్ గ్రామాలలో శనివారం మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ..కల్వకుర్తిలో గులాబీ జెండా ఎగరవేయాలని కెసిఆర్‌ను హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా గెలిపించాలని ఆయన పేర్కొ న్నారు.మన పిల్లల బంగారు భవిష్యత్తు బాగుండాలంటే కెసిఆర్‌కు ఓటు వేయాల న్నారు.అనంతరం సేవాలాల్ గుడి నిర్మాణానికి రెండు లక్షల పదారు వేల రూపా యల చెక్కును గ్రామస్తులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్,ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,రైతు కమి టీ అధ్యక్షుడు నర్సింహ,సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు గోపాల్ నాయ క్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్,సర్పంచ్‌లు లలిత జ్యోతయ్య,సక్రి కిషన్,జగ్ని దాసరి కిష్టమ్మ,కో ఆప్షన్ సభ్యులు ఇమ్రాన్, నాయకులు, చెవిటి విజయకుమార్,సత్యం స్వామి,రాజు, మల్లేష్, తదితరులు ఉన్నారు.

యూనియన్ బ్యాంకు ఎటీయంలో చోరీ

ఎటిఎంను ధ్వంసం చేసిన దుండగులు

కోట్‌పల్లి,అక్టోబరు 14, ప్రభాతవార్త :

కోట్‌పల్లి మండల కేంద్రంలో శుక్రవారం నాడు రాత్రి పన్నెండు గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు యూనియన్ బ్యాంకు ఎటీయం చోరికి పాల్పడి ధ్వంసం చేసిన సంఘటన కోట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. శుక్రవారం నాడు అర్ధరాత్రి పన్నెండు గంటల సమయంలో ఏవరో గుర్తు తెలియని వ్యక్తులు ఎటీయం ధ్వంసం చేసి పరారుయ్యారు దీంతో వెంటనే స్థానిక ఎస్సై స్రవంతి,క్లూస్ టీం అక్కడికి వెళ్ళి పరిశీలించారు. ఎటీయంకు ఫింగర్ పింట్ ఉన్నదని దీని ఆధారంగా బ్యాంకు ఎటీయంకు ధ్వంసం చేసిన వ్యక్తులను త్వరలోనే పట్టుకుంటామన్నారు. ఈ విషయంపై బ్యాంకు మేనేజర్‌కు చారవాణీ ద్వారా సమాచారం ఇవ్వడం జరిగిందని తను యూపిలో ఉన్నానని రెండు రోజుల్లో బ్యాంకు వస్తానని సమాధానం ఇచ్చారని బ్యాంకు మేనేజర్ వచ్చక సీసీ పుటేజ్ పరిశీలిస్తామన్నారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై స్రవంతి పేర్కొన్నారు,

మండలలో సీసీ కెమెరాలు లేక రోజుకో దొంగతనం..!

మండల కేంద్రంలో సరిగా సీసీ కెమెరాలు లేక రోజుకో దోంగతనం జరుగుతానే ఉన్నాయని గత రెండు సంవత్సరాలు కిందట అప్పటి ఎస్సై వెంకట్‌నారాయణ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని మండల నాయకులకు చెప్పిన పట్టించుకోలేదని ఇలాంటి ఘటనలు ఎన్నో చోటు చేసుకుంట్నాయని మండల వాసులు తీవ్రంగా మండి పడుతున్నారు. గతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు లేకపోవడంతో మండల కేంద్రంలోని మార్కెండేయ మందిరంలో ఉన్న నవగ్రహాలను రాడ్డుతో తోలగించి గుడి ముందున్న మురుగు కాల్వాలో వేశరని ఇప్పుడెమో ఎటీయంనే ధ్వంసం చేయడం రోజు రోజుకు మండలంలో దోంగలు రెచ్చిపోతున్నారని మండల వాసులు వాపోతున్నారు. ఇప్పటికైన నాయకులు ముందుకు వచ్చి సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తే ఇలాంటి ఘటనలు జరగకుండా ఉంటాయని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు,

సరిహద్దు చెక్‌పోస్టులో పటిష్ట నిఘా

-అక్రమ మద్యం,డబ్బులు తరలింపుకు అడ్డుకట్ట వేయాలి

- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలిన

జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్

కొడంగల్,అక్టోబర్ 14ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు తెలంగాణా-కర్నాటక రాష్ట్ర సరిహద్దులోని చెక్‌పోస్టుల్లో పటిష్ట నిఘా ఏర్పాటుతో అక్రమ మద్యం, డబ్బులు తరలింపునకు అడ్డుకట్ట వేసేలా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్,కొడంగల్ అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యా నాయక్ అన్నారు. శనివారం పరిగి డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డితో కలిసి దౌల్తాబాద్ మండలంలోని చంద్రకల్ చెక్‌పోస్టును పరిశీలించారు.అనంతరం చెక్‌పోస్టు దగ్గర పోలీసులతో కలసి పలు వాహనాల తనిఖీలు చేపట్టారు.అలాగే కొడంగల్ మండల పరిధిలో రావులపల్లి సమసా ్యత్మక పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి ఏర్పాట్లపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున చెక్‌పోస్టు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ రహదారిపై వచ్చిపోయే ప్రతి వాహ నాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. వాహనాల్లో డబ్బులు,మద్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు సిబ్బంది పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా కొడంగల్ తహశీల్దార్ బి.విజయ్‌కుమార్,సీఐ రాములు, కొడంగల్, దౌల్తాబాద్ ఎస్సైలు భరత్‌రెడ్డి,రమేష్, పోలీసు,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

రసవత్తరంగా సాగుతున్న క్రీడా పోటీలు

**మొయినాబాద్, అక

ఏకగ్రీవ తీర్మాణం అందజేస్తున్న విశ్వబ్రాహ్మణులు

సిద్దిపేట అభివృద్ధి దేశానికే ఆదర్శం

చిన్నకోడూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త : సిద్దిపేట నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి దేశానికే అదర్శంగా నిలుస్తుందని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు కాముని శ్రీనివాస్ అన్నారు. చిన్నకోడూరు మండల కేంద్రంలో శనివారం విశ్వబ్రాహ్మణ మన్వయ సంఘం సభ్యులు బిఆర్ఎస్ అభ్యర్థి తన్నీరు హరీష్‌రావుకే తమ మద్దతు అంటూ ఏకగ్రీవ తీర్మాణం చేసి అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సిద్దిపేట అభివృద్ధిని చూసి ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేకపోతున్నాయన్నారు. హరీష్‌రావుకే తమ మద్దతు అంటూ మండల పరిధిలోని అన్ని కుల సంఘాల స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఏకగ్రీవ తీర్మాణాలు చేసి ఇస్తున్నారని తెలిపారు. తిరిగి మూడో సారి బిఆర్ఎస్ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఎంత ఖాయమో హరీష్‌రావుకు లక్ష 50 వేల మెజార్టీ రావడం కూడా అంతే ఖాయమన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఉమేష్‌చంద్ర, పానుగంటి శారదరమేష్, తడకమల్ల శ్రీకాంత్, గోపాలపుర ం శ్రీనివాస్, రాజలింగం, సుందరయ్య చారి, రాచంద్రంచారి, కిష్టయ్యచారి, విజయ్‌భాస్కర్‌చారి, రాములుచారి, రాజేశంచారి, నరేష్‌చారి, రాజుచారి, తదితరులు పాల్గొన్నారు.

17న సిఎం సభను విజయవంతం చేద్దాం

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని నాగదేవత గుడి సమీపంలోని సిరిసిల్ల రోడ్డులో ఈనెల 17న నిర్వహించ తలపెట్టిన ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేద్దామని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని గంగాపూర్‌లో శనివారం కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈనెల 17న నిర్వహించ తలపెట్టిన ప్రజా ఆశీర్వాద సభకు సిఎం కెసిఆర్ హాజరవుతున్నారని తెలిపారు. లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, మహిళలు, రైతులు, యువకులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు లింగారెడ్డి, వేణు, దరిపల్లి సాయిలు, అశోక్‌రెడ్డి, స్వామి పాల్గొన్నారు.

రఘునందన్‌రావు దళిత వ్యతిరేకి..

తొగుట, అక్టోబర్ 14, ప్రభాతవార్త : దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు దళిత వ్యతిరేకని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అరోపించారు. శనివారం అయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేసి కొనసాగుతున్న పథకాలను నిలిపి వేయాలని ఎన్నికల కమీషన్‌కు రాత పూర్వకంగా ఫిర్యాదు చేసి పేదల పట్ల వారికున్న వ్యతిరేకతను చాటుకున్నారని తెలిపారు. సిఎం కెసిఆర్ దళితుల జీవితాల్లో వెలుగును నింపే పథకం దలితబంధును నిలిపివేయాలని ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేయడం సరికాదన్నారు. బిజెపి దళిత వ్యతిరేక పార్టీ అని నిరూపించడన్నారు. బీసీల అభ్యున్నతి కోసం అమలు చేస్తున్న బీసీ బంధు, గృహాలక్ష్మీ, మైనార్టీల అర్థిక సహాయం సైతం నిలిపివేయాలని ఫిర్యాదు చేయడం తగదన్నారు.

విద్యార్థిని ప్రవలిక ఆత్మహత్య బాధాకరం

బిజెపి మహిళా మోర్చా అసెంబ్లీ కన్వీనర్ జ్యోతి పండాల్

జహీరాబాద్, అక్టోబరు 14, ప్రభాతవార్త: కుటుంబ పాలన, గూండాగిరి పాలనలో ఎందరి చావులను చూడాల్సి వస్తుందో అని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా అసెంబ్లి కన్వీనర్ జ్యోతి పండాల్ విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం యువత పరీక్షలు రాసేందుకు వ్యయ ప్రయాసాలకు ఓర్చి శిక్షణ పొంది పరీక్షలు రాసినా ప్రయోజనం లేకుండా పోయిందని ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. నోటిఫికేషన్‌లు జారీ చేయడం, రద్దు చేయడం , పరీక్షలు నిర్వహించడం, తిరిగి మరో మారు పరీక్షలు నిర్వహించడం రాష్ట్రంలో పరపాటిగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. కుటుంబ పాలనను సాగనంపాల్సిన అవసరం ప్రతి తెలంగాణ బిడ్డలపై ఉందని గుర్తు చేశారు.

మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిక

మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకుల దృశ్యం

సదాశివపేట, అక్టోబరు 14, ప్రభాతవార్త: బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు, అమలు చేస్తున్న పథకాలకు ఆకర్షితులపై ఆయా పార్టీల నుంచి నాయకులు బిఆర్ఎస్‌లో చేరుతున్నారని మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. శనివారం పట్టణంలోని ఓ ప్రయివేటు ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 300 మంది కాంగ్రెస్ శ్రేణులు మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్, రాష్ట్ర ఎంఎస్ఐడిసి చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ల సమక్షంలో కారెక్కారు. సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఖతం కావడం ఖాయమని చింత ప్రభాకర్, ఎర్రోళ్ల శ్రీనివాస్‌లు గుర్తు చేశారు. 365 రోజులు ఫోన్ చేసినా ఎమ్మెల్యే జగ్గారెడ్డి అందుబాటులోకి వచ్చారా అని ప్రశ్నించారు. సిడిసి చైర్మన్ బుచ్చిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, కౌన్సిలర్లు, పట్టణ బిఆర్ఎసన నాయకులు పాల్గొన్నారు.

నాణ్యత లేని రహదారి.. ఇబ్బందులో వాహనదారులు

వెంకట్‌రావుపల్లిలో కోతకు గురవుతున్న ప్రధాన రహదారి

చిన్నశంకరంపేట, అక్టోబర్ 14, ప్రభాతవార్త: చిన్నశంకరంపేట మండలం వెంకట్‌రావుపల్లి వద్ద గవ్వలపల్లి నుండి రామాయంపేటకు వెళ్లే ప్రధాన రహదారి కొన్ని రోజుల క్రితం కురిసిన వర్షాలకు కోతకు గురైంది. ప్రస్తుతం ఎలాంటి మరమ్మత్తులు చేయకపోవడంతో రోడ్డు కిందకి కోట్టుకు పోయింది. రాత్రి వెళలలో ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంది. సంబంధిత అధికారులు రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని వాహన చోదకులు కోరుతున్నారు.

నేటి నుంచి అమెజాన్ గ్రేట్ పెస్టివల్

భారతదేశంలో అతిపెద్ద పండగ సంబరం అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ అక్టోబర్ 8 నుంచి ప్రారంభం కానుంది. ప్రైమ్ సభ్యులకు ఇది 24గంటల ముందే అందుబాటులోకి వస్తుంది. అమెజాన్.ఇన్‌లో వివిధ కేటగిరీల్లో 5000లకు పైగా కొత్త ప్రొడక్ట్ లాంచ్‌లో గొప్ప డీల్స్ భారీ సేవింగ్స్ బ్లాక్ బాస్టర్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో ఈ పండగ సీజన్ వేడుకగా జరుపుకోండి.

పండుగ మూడ్‌లోకి ప్రవేశించండి

అతిపెద్ద మహిళల ఎథ్నిక్ దుస్తులు బ్రాండ్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న దాని పండుగ కలెక్షన్ త్యోహార్‌ని విడుదల చేసింది. ఈ కలెక్షన్ సాంప్రదాయ ప్రింట్‌లను సమకాలీన డిజైన్‌లతో సజావుగా మిళితం చేయడం ద్వారా సీజన్ సారాంశాన్ని సంగ్రహిస్తుంది. పం డుగ సీజన్‌లో తమదైన ముద్ర వేయడానికి రూపొందించబడిన ప్రత్యేకమైన దస్తులనుత్యోహార్ కలిగి ఉంది.



మాట్లాడుతున్న గొర్ల కురుమల ఉద్యమ నాయకులు వీరన్నయాదవ్

రెండో విడత గొర్రెల పంపిణీ ఇంకెప్పుడు !?

గొర్ల కురుమ ఉద్యమ నాయకులు గొర్ల వీరన్న యాదవ్

హుస్నాబాద్, అక్టోబరు14, ప్రభాతవార్త : హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా రెండవ విడత గొర్ల పంపిణీ కార్యక్రమాన్ని ఇంకెప్పుడు చేపడతారని గొర్ల కురుమ ఉద్యమ నాయకులు గొర్ల వీరన్న యాదవ్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం రోజున పట్టణంలోని తిరుమల గార్డెలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ నియోజకవర్గంలో గొల్ల కురుమలం ఆర్థికంగా వెనుకబడి ఉన్నామని, గొర్ల కోసం గత ఐదు నెలల క్రితమే అప్పులు చేసి మరి 850 మంది రైతులం డిడిల రూపంలో వాటా ధనంగా రూ 4కోట్ల రూపాయలు చెల్లించి నప్పటికి తమకు రావాల్సిన గొర్లు ఇప్పటి వరకు రాలేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై స్థానిక శాసనసభ్యులు సతీష్‌కుమార్, జిల్లా మంత్రి హరీష్‌రావులను ఇది వరకే కలిసామని, చివరిసారి కలిసినప్పుడు ఈనెల చివరిలో వస్తాయని హామీ ఇచ్చారని ఇచ్చిన హామీ మేరకు తమకు రావాల్సిన గొర్రెలను పంపిణీ చేయడంతో పాటు 50 సంవత్సరాలు నిండిన గొర్ల కాపరుకలు నెలకు రూ 5వేల ఫించన్, ప్రమాదవశాత్తు మరణిస్తే 10లక్షల ఆర్థిక సహాయం, నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో తమ సహకార సంఘానికి 5ఎకరాల భూమికేటాయించాలని తమ డిమాండ్‌లను అన్ని పార్టీలు మేనిఫెస్టోలలో పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మ్యాదరబోయిన వేణుయాదవ్, వల్లపు రాజు, జనగామ ఉపసర్పంచ్ కొమురవెల్లి, సహకార సంఘాల అధ్యక్షులు సంపత్, అశోక్, అజయ్, లింగయ్య, భూ నిర్వాసితుల కమిటి నాయకులు రాగి శ్రీనివాస్ యాదవ్, రాకేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాలు నాశనం చేసి సభలు పెట్టుకుంటారా!

దళితరైతు ఎనగందుల లక్ష్మీనారాయణ

హుస్నాబాద్, అక్టోబరు14, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు (ఆదివారం) రోజున హుస్నాబాద్‌లో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్ల కొరకు అనువైన స్థలం లేకపోవడంతో పట్టణానికి చెందిన దళితరైతు సాగుచేసు కుంటున్న పంట పొలంలో తనకు ఎలాంటి సమాచారం అందించకుండానే సాగు చేస్తున్న నువ్వు చేనును ధ్వసం చేసిన తీరుపై రైతు లక్ష్మీనారాయణ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌తో పాటు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడవెంకటరెడ్డిలకు శనివారం రోజున ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న చాడ వెంకటరెడ్డి రైతు అనుమతి లేకుండా పంటను ధ్వంసం చేయడం బిఆర్ఎస్ నాయకులకు సరికాదన్నారు. వెంటనే నష్టపోయిన రైతుకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

బిఆర్ఎస్‌లో చేరిన పేయింటింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు

ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరుతున్న యూనియన్ సభ్యులు

రామచంద్రాపురం, అక్టోబరు 14, ప్రభాతవార్త: రానున్న శాసన సభ ఎన్నికల్లో పటాన్‌చెరు నుంచి బిఆర్ఎస్ తరఫున పోటీ చేయనున్న సిట్టింగ్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డికి తమ మద్దతు ఉంటుందని పేయింటింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులు అన్నారు. శనివారం సాయంత్రం రామచంద్రాపురం డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సమక్షంలో యూనియన్ నాయకులు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణలో అన్ని వర్గాల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. పేయింటింగ్ వర్కర్స్ ఊనియన్ కార్యకాలపాల కోసం ఎన్నికల తర్వాత స్వంత భవనం నిర్మిస్తామని హామి చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందచేలా చొరవ తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహాగౌడ్, బిఆర్ఎస్ సీనియర్‌నాయకులు ఆదర్శ్‌రెడ్డి, సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ కుమార్ గౌడ్, ఐలేష్ యాదవ్, నాయకులు, అసోసియేషన్ అధ్యక్షులు సుధాకర్, బాలప్ప, కుద్బుద్దీన్, రఫీ, శ్రీనివాస్, నగేష్, భాగయ్య తదితరులు పాల్గొన్నారు.

బస్సు ద్విచక్రవాహనం ఢీ : ఒకరికి తీవ్ర గాయాలు

అల్లాదుర్గం, అక్టోబరు 14, ప్రభాతవార్త: బస్సు, బైక్ ఢీకుని ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన మెదక్ జిల్లా అల్లాదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని గడి పెద్దాపూర్ బస్టాప్ వద్ద శనివారం చోటు చేసుకుంది. నారాయణఖేడ్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నారాయణఖేడ్ నుంచి సికింద్రాబాద్ వైపు అతివేగంతో వెళ్తున్న తరుణంలో గడి పెద్దాపూర్ గ్రామం నుంచి ద్విచక్రవాహనాదారులు అతివేగంగా వచ్చి బస్సును ఢీకొనడంతో వాహనంపై వస్తున్న పాల్య శంకర్ (38) ఎగిరి రోడ్డుపై పడ్డాడు. అతి తలకు బలమైన గాయాలై పరిస్థితి ఆందోళన కరంగా వుండడంతో అతని కుటుంబీకులు చికిత్స నిమిత్తం 108 వాహనంలో జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చినట్లు కటుంబీకులు తెలిపారు.

బస్సు కింద పడిపోయిన బైక్ దృశ్యం

మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా సంతోష్‌గౌడ్

నియామక పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

బెజ్జంకి, అక్టోబర్ 14, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా మండలంలోని వడ్లూరు గ్రామానికి పులి సంతోష్‌గౌడ్‌ను నియమించినట్లు మానకొండూరు నియోజకవర్గం పార్టీ ఇంచార్జి కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాన్ని సంతోష్‌గౌడ్‌కు అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలన్నారు. సంతోష్‌గౌడ్ మాట్లాడూత పార్టీ పథకాలను, హామీలను ప్రజలకు వివరించి రాబోయే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తానని తెలిపారు. పార్టీ మండల అధ్యక్షులు ముకి ¾స రత్నాకర్‌రెడ్డి, నాయకులు దామోదర్ తదితరులు ఉన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

నర్సాపూర్ రూరల్, అక్టోబర్ 14. ప్రభాతవార్త: అప్పులు అధికమై తెచ్చిన అప్పులు ఏలా తీర్చాలి అంటు మనస్థాపం చెంది ఒక వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని తుజాల్‌పూర్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. ఈ సంఘటన వివరాలు ఎస్ఐ శివకుమార్ కథనం ప్రకారం ఇలా వున్నాయి. తుజాల్ పూర్ గ్రామా నికి చెందిన మంగళి సుధాకర్ (40) వ్యసాయం చేసుకుంటు జీవనం సాగిస్తు న్నట్లు తెలిపారు. కాగా మృతుడు సుధాకర్ కు 1 ఎకరం పోలం ఉండగా 3 నెలల క్రితం అప్పులు చేసి బోర్ వేశాడని తెలిపారు. తెచ్చిన అప్పులు ఏవిదంగా తీర్చాలో తెలియక మనస్థాపసానికి గురై శుక్రవారం రాత్రి బయటకు వెళ్లి వస్తానని చెప్పి ఇంటికి పక్కన ఉన్న పశువుల కొట్టం లో వాసానికి నైలాన్ తాడుతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిమృతి చెందాడని తెలిపారు. శనివారం ఉదయం బార్య వెధుకుచుండగా పక్కన ఉన్న కొట్టంలో ఉరి వేసుకని వేలాడుతున్న తన భర్తను చూసి బోరున విలపించింది. దీంతో ఇరుగు పొరుగు వారు వచ్చి కిందకు దించారు. అప్పుల బాధలతో మంగళి సుధాకర్ మనస్థాపం చెంది ఉరి వేసుకొని మృతి చెందాడని తెలిపారు. మృతుడి బార్య పిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివకుమార్ తెలిపారు.

ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దొడ్ల వెంకట్‌ను సన్మానిస్తున్న నాయకులు

సంగారెడ్డిలో ప్రజాశక్తి పార్టీ జెండా ఎగురుతుంది

ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, సంగారెడ్డి అభ్యర్థి వెంకట్

సదాశివపేట, అక్టోబరు 14, ప్రభాతవార్త: రానున్న శాసన సభ ఎన్నికల్లో సంగారెడ్డి నియోజకవర్గంపై ప్రజా శక్తి పార్టీ జండా ఎగరడం తధ్యమని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, సంగారెడ్డి అసెంబ్లి అభ్యర్థి దొడ్ల వెంకట్ అన్నారు. శనివారం దొడ్ల వెంకట్‌ను పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దొడ్ల వెంకట్ మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంతో శాసన సభ్యులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. విద్యావంతుడనైన తనకు ఓ మారు అవకాశం కల్పిస్తే 5వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తామన్నారు. ప్రజలు ఓటును అమ్ముకోవద్దని వినతి చేశారు. పార్టీ నాయకులు బ్రహ్మాజి, నీరుడి రవి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన వారికి దొడ్ల వెంకట్ పార్టీ ఖండువాలు కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త బస్వరాజ్ పాటిల్, రాష్ట్ర కార్యదర్శి విరేష్ పాటిల్, జిల్లా కార్మిక విభాగం అధ్యక్షులు కటనకం విరేష్ గుప్త, జిల్లా నాయకులు బ్రహ్మాజీ, సందీప్ పాటిల్, రఫిక్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

శనిఘాట్ దేవాలయంలో మాజీ మంత్రి పూజలు

సప్తగిరి శనిఘాట్ దేవాలయంలో పూజలు చేసుతున్న మాజీ మంత్రి చంద్రశేఖర్

ఝరాసంగం, అక్టోబరు 14, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఏడాకులపల్లి గ్రామ శివారులోని శ్రీ సప్తగిరి శనిఘాట్ దేవాలయం శనివారం భక్తులతో సందడిగా మారింది. శనివారం అమావాస్య కావడంతో గ్రామస్థులతో పాటు నియోజకవర్గం లోని ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని శనీశ్వరుడికి తైలాభిషేకం చేసి దర్శించుకున్నారు. ఆలయానికి మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య సమన్వయకర్త డాక్టర్ ఏ చంద్రేశేఖర్ పార్టీ నాయకులతో కలిసి చేరుకుని దైవదర్శనం చేసుకున్నారు. శనేశ్వరుడికి మాజీ మంత్రి తైలం, నువ్వులు సమర్పించి హోమాల్లో పూజలు చేశారు. కార్యక్రమంలో ఝరాసంగం, న్యాల్‌కల్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంత్‌రావు పాటిల్, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, అనంత్ నవీన్, నాగిరెడ్డి, నరేందర్ గాడే, శ్రీనివాస్, సృజన్ పాటిలన, శివనా, నాగేష్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేద్దాం

విలేకరులతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు

కొమురవెల్లి, అక్టోబర్ 14, ప్రభాతవార్త : జనగామ జిల్లా కేంద్రంలో ఈనెల 16న తలపెట్టిన సిఎం కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయడానికి మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు అన్ని వర్గాల ప్రజలు పెద్ద యెత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని వైస్ ఎంపిపి కాయిత రాజేం దర్‌రెడ్డి, సర్పంచ్‌లు పచ్చిమడ్ల సా్వమిగౌడ్, సార్ల లతకిష్టయ్య, బీమనపల్లి కరుణాకర్, ఎంపిటిసి బచ్చల సాయిమల్లులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ అభివృద్ధి కేవలం బిఆర్ఎస్ సర్కారుతోనే సాధ్యమైందన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ప్రతి ఒక్కరూ అండగా నిలిచి రాబోయే ఎన్నికల్లో పార్టీని గెలుపించుకుందామన్నారు. కార్యక్రమంలో నాయకులు గొల్లపల్లి కిష్టయ్య, తలారి కిషన్, నర్సింహులుగౌడ్, కృష్ణగౌడ్, ఏర్పుల మహేష్, శ్రీధర్, సురేష్, స్వామిగౌడ్, నారాయణగౌడ్, రఘువీరారెడ్డి, నర్సింగరావు, రాజు, పర్శరాములు, అంజనే యులు, సత్యనారాయణ, రమేష్‌గౌడ్, వంశీధర్‌రెడ్డి, నాగిరెడ్డి, మహేందర్ యాదవ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌కు ఆశీర్వాద సభలు పెట్టే అర్హత లేదు

ప్రవళికకు నివాళులర్పిస్తున్న బిఎస్‌పి నాయకులు

కోహేడ, అక్టోబర్ 14, ప్రభాతవార్త: నిరుద్యోగులను మోసం చేస్తున్న సిఎం కెసిఆర్‌కు ఆశీర్వాద సభలు పెట్టే అర్హత లేదని బిఎస్‌పి నాయకులు దెబ్బట యాదయ్య, మైల తిరుపతి, చెప్యాల శ్రీనివాస్, చిట్యాల అశోక్, వేల్పుల నరేష్‌బాబు, చుక్క ఎల్లయ్యలు అన్నారు. కోహేడ మండల కేంద్రంలో శనివారం బిఎస్‌పి అధ్వర్యంలో గ్రూప్-టూ అభ్యర్థి ప్రవళిక అత్మహత్య చేసుకోవడంతో అమె చిత్ర పటానికి నివాళులర్పించి మాట్లాడారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో బిఆర్ఎస్ సర్కారు నిరుద్యోగులకు తీరని అన్యాయం చేస్తుందన్నారు. నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్న సిఎం కెసిఆర్‌కు ప్రజా ఆశీర్వాద సభలు పెట్టు నైతిక హక్కు లేదన్నారు. నిరుద్యోగులకు తీరని అన్యాయం చేస్తున్న బిఆర్ఎస్ సర్కారుకు అన్ని వర్గాల ప్రజలకు కలిసి తగిణ గుణపాఠం చెప్పాలన్నారు. బిఆర్ఎస్ సర్కారు బంధులు, పథకాల పేరిట పేదలను మోసం చేస్తుందన్నారు. గ్రామ గ్రామాన బెల్టుషాపులను ఏర్పాటు చేసి యువతను సర్కారు తాగుడుకు బానిసలను చేస్తుందన్నారు.

ఛత్రపతి శివాజీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలి

-జిల్లా విశ్వహిందూ పరిషత్ సంఘటన మంత్రి పుట్టి మల్లేశం

శివాజీ రథయాత్ర దృశ్యం

పెద్దశంకరంపేట, అక్టోబర్14 ప్రభావార్త: ఛప్రపతి శివాజీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించి హిందూ ధర్మ పరిరక్షణ కోసం కృషి చేయాలని విశ్వహిందూ పరిషత్ మెదక్ జిల్లా సంఘటన మంత్రి పుట్టి మల్లేశం అన్నారు. ఛత్రపతి శివాజీ పట్టాభిషేకం జరిగిన 350 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శ్రీశైలం స్మృతి కేంద్రం ఆధ్వర్యంలో చేపట్టిన శివాజీ రథయాత్ర శనివారం పెద్దశంకరంపేటకు చేరుకుంది. విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ హిందూ సంఘాల ఆధ్వర్యంలో తిరుమలాపూర్ ఆంజనేయ స్వామి దేవాలయం నుండి పట్టణ పురవీధుల గుండా బైక్ ర్యాలీతో పాటు శోభాయాత్ర నిర్వహించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ నేటి యువతకు స్ఫూర్తిధాయకమని ఆయన అన్నారు. హిందూ సంఘాల ఆధ్వర్యంలో రథయాత్రకు భారీ స్వాగతం పలికారు. విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు ఎర్ర శ్రీహరి, ఆర్ఎస్ఎస్, బజరంగ్ దళ్ హిందూ సంఘాల బాధ్యులు సీతారామారావు దేశ్‌పాండే, జంగం రాఘవులు, క్రాంతిలాల్, జైహింద్‌రెడ్డి, వీరప్ప, సతీష్‌గౌడ్, కృష్ణమూర్తి, సర్వేశ్వర్, సంతోష్ కుమార్, రవి వర్మ పాల్గొన్నారు.

యూనిఫాంలను అందచేస్తున్న కార్పోరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి

విద్యార్థులకు యూనిఫాంలు అందజేత

రామచంద్రాపురం, అక్టోబరు 14, ప్రభాతవార్త: భేల్ టౌన్‌షిప్‌లోని అభిలాష వొకేషనల్ సెంటర్‌లో వార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం 80 మంది విద్యార్థులకు యూనిఫాంలను కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి అందచేశారు. కార్పోరేటర్ తనయుడు జీవీర్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని కార్పోరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి అంగవైకల్యం గల పిల్లలకు ఉచితంగా డ్రస్‌లు అందించారు. వొకేషనల్ సెంట్‌లో శిక్షణ పొందుతున్న అంగవైకల్యం గల వారు చేసిన చేతి వృత్తులను కార్పోరేటర్ పరిశీలించారు. తరగతి గదుల్లో షేడ్ మరమ్మత్తులు చేయిస్తామని కార్పోరేటర్ హామి చేశారు. వార్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రానున్న రోజుల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమానికి వార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వన్నవరం ఆద ర్శ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సరస్వతి, సత్యవాతి, వినోద్, సరోజ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

3 కాటన్‌ల మద్యం పట్టివేత

రామచంద్రాపురం, అక్టోబరు 14, ప్రభాతవార్త: ఆటోలో అక్రమంగా మధ్యాన్ని తరలిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసకున్న సంఘటన శుక్రవారం రాత్రికి రామచంద్రాపురం పోలీసు ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం...మెదక్ జిల్లా శంకరంపేటకు చెందిన ఇస్లావత్ దామోదర్ ఆటోలో 3 కాటన్‌లలో అక్రమంగా తరలిస్తున్న బీర్ బాటిల్‌లను పట్టణంలోని డైమండ్ చౌరస్తాలో అక్రమంగా తరలిస్తున్న మధ్యంను స్వాధీనం చేసుకున్నారు. లక్కీ వైన్స్ దుకాణంలో కొనుగోలు చేసిన బీర్ సీసాలను రామోజీపల్లిలోని ఇస్లావత్ దామోదర్ బెల్ట్ షాప్‌లో అమ్మేందుకు తరలిస్తుండగా మధ్యంను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్ల